నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

- మరాఠీ, బెంగాలీ, అసోం, పాళీ, ప్రాకృత్ భాషలకు సంప్రదాయ భాషల హోదాను కల్పిస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది.
- ఒకే దేశం ఒకే ఎన్నిక నిర్వహణకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది.
- పౌరసత్వ సవరణ చట్టాన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మార్చి 11న నోటిఫై చేసింది.

nipuna
Every Wednesday Free Supplement
09.
4 డిసెంబర్ 2024
పేజీలు 12

## ఐటీ

**మెరుగైన వృద్ధి**

- ఐటీ, ఐటీ ఆధారిత ఎగుమతులు, ఉద్యోగాల కల్పనలో హైదరాబాద్ మంచి వృద్ధిని నమోదు చేసింది. దేశ వ్యాప్త వృద్ధి రేటు కంటే అధికంగా ఇక్కడ నమోదవుతుంది. ఐటీ ఉద్యోగాల కల్పనలో కూడా హైదరాబాద్ అగ్రస్థానంలో ఉంది.

**సింగరేణి ఐటీ విభాగం**

- సింగరేణి ఐటీ విభాగానికి జాతీయ స్థాయిలో అవార్డ్ లభించింది. ఉద్యోగుల సమాచారంతో పాటు సేవల్లోనూ సాంకేతికతను వినియోగిస్తున్నందుకు అత్యుత్తమ ఐటీ సేవల సంస్థగా ఎక్స్‌ప్రెస్ కంప్యూటర్ అనే సంస్థ గుర్తించింది.

## ఇతర ఘనతలు

**లోక్ అదాలత్ కేసుల పరిష్కారం**

- దేశ వ్యాప్తంగా 2024 సెప్టెంబర్ రెండో వారంలో జరిగిన లోక్ అదాలత్‌లో తెలంగాణ రాష్ట్రం తొలి స్థానంలో నిలిచింది. తెలంగాణలో మొత్తం 6.41 లక్షల కేసులు పరిష్కారమయ్యాయి.

**సైబర్ నేరాల కట్టడి**

- సైబర్ నేరాల విశ్లేషణ విధానంలో ప్రతిభ చూపినందుకు తెలంగాణకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ప్రత్యేక అవార్డ్ ప్రకటించింది. ఐ4సీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ప్రత్యేకంగా సమన్వయ విధానం అమలవుతుంది. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇందులో పురోగతి చూపింది.

## పురస్కారాలు

**అవయవదానం**

- అవయవ మార్పిడిలో తెలంగాణ ఉత్తమ రాష్ట్రంగా నిలిచింది. 200 మంది జీవన్మృతుల అవయవాలు దానం చేయించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న 729 మందికి పునర్జన్మను అందించారు.

**సామాజిక తనిఖీ**

- ఎంజీఎన్ఆర్ఈజీఏ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల సామాజిక తనిఖీ వంద శాతం పూర్తయింది. 2022-23కు సంబంధించి 100% సామాజిక తనిఖీ పూర్తి చేసిన రాష్ట్రాలు దేశంలో రెండు మాత్రమే ఉన్నాయి. అవి తెలంగాణ, కేరళ.

**ఆరోగ్య కేంద్రాలకు గుర్తింపు**

- వైద్య, ఆరోగ్య వసతుల్లో ఉన్నత ప్రమాణాలను పాటించి నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్ గుర్తింపు తెలంగాణలో ఐదు ఆస్పత్రులకు దక్కింది. అవి..



1. ఏరియా ఆస్పత్రి, హుజూరాబాద్ (కరీంనగర్)
2. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కథలాపూర్ (కరీంనగర్)
3. కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ఉట్నూర్ (అదిలాబాద్)
4. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం- అడ్డగుంటపల్లి (పెద్దపల్లి)
5. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం- ఏఏఎం దంసులాపురం (ఖమ్మం జిల్లా)

## రికార్డులు

**రెడ్డీస్ ల్యాబొరేటరీస్**

- డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ గిన్నిస్ రికార్డ్ దక్కించుకుంది. మధుమేహంపై రోగులకు అవగాహన కలిగించిన సందర్భంలో ప్రపంచంలోనే అతిపెద్ద బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఇది గిన్నిస్ రికార్డుల్లో చోటు సంపాదించింది.

**తైక్వాండో ప్రదర్శన**

- మహిళలతో తైక్వాండో ప్రదర్శన నిర్వహించడం ద్వారా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నిజామాబాద్ జిల్లా మహిళలు చోటు దక్కించుకున్నారు. నిజామాబాద్‌లోని గిరిరాజ్ కళాశాలలో 14 వేల మంది తైక్వాండోలో శిక్షణ పొందారు.

## రాష్ట్రాలు-వార్తాంశాలు

**లడఖ్**

- ప్రపంచంలోనే అత్యంత ఎత్తులో పారా క్రీడల కేంద్రాన్ని లడఖ్‌లో ప్రారంభించారు. ఇందుకు ఆదిత్య మెహతా ఫౌండేషన్ సాయం చేసింది.
- ప్రజా రవాణా కోసం దేశంలోనే తొలిసారి గ్రీన్ హైడ్రోజన్ బస్సును లడఖ్‌లో ప్రారంభించారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తులో అందుబాటులోకి వచ్చిన గ్రీన్ హైడ్రోజన్ బస్సు కూడా ఇదే.
- మేజర్ అట్మాస్పియరిక్ చెరెన్‌కోవ్ ఎక్స్‌పెరిమెంట్ ప్రయోగశాలను లడఖ్‌లోని హాన్లేలో ఏర్పాటు చేశారు.
- దేశంలో తొలి అనలాగ్ పరిశోధన కేంద్రాన్ని లడఖ్‌లో ఏర్పాటు చేయనున్నారు. చంద్రుడు, అంగారక గ్రహ పరిస్థితులను సృష్టించి పరిశోధనలు సాగిస్తారు.



**జమ్మూ కశ్మీర్**

- పీఎం విశ్వకర్మ యోజనను అమలు చేయనున్న తొలి కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూ కశ్మీర్
- శ్రీనగర్ నగరానికి వరల్డ్ క్రాఫ్ట్ సిటీ ట్యాగ్ దక్కింది. జైపూర్, మలప్పురం, మైసూర్ తర్వాత ఈ గుర్తింపును పొందినది శ్రీనగరే.

**హిమాచల్ ప్రదేశ్**

- పర్యావరణ అనుకూల మౌలిక సదుపాయాలను కలిగి ఉందంటూ ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ సర్టిఫికేషన్ పొందిన తొలి జువాలాజికల్ పార్క్‌గా దుర్గేశ్ అరణ్య పార్క్ నిలిచింది.
- వివాహ వయస్సును మహిళలకు 18 నుంచి 21 సంవత్సరాలకు పెంచుతూ హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఒక బిల్లును ఆమోదించింది.
- భారతదేశ మొట్టమొదటి హైబ్రిడ్ పిచ్ హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో నిర్మించారు.
- దేశంలో తొలి బహుళార్ధ హరిత హైడ్రోజన్ పైలట్ ప్రాజెక్ట్ హిమాచల్ ప్రదేశ్‌లోని సట్లెజ్ జల్ విద్యుత్ నిగమ్‌లో ప్రారంభించారు.
- ప్రభుత్వ అవసరాలకు పెట్రోల్, డీజిల్ వాహనాల కొనుగోలును హిమాచల్‌ప్రదేశ్ నిలిపివేసింది.

**ఉత్తరాఖండ్**

- దేశంలో తొలి హెలీ అంబులెన్స్ సంజీవనిని ప్రధాని మోదీ ప్రారంభించారు.
- దేశంలో తొలి రచయితల గ్రామాన్ని డెహ్రాడూన్‌లోని తనో అనే గ్రామంలో ప్రారంభించారు. రచయితలకు అనుకూలమైన వాతావరణం, పుస్తకాలు ఇందులో అందుబాటులో ఉంటాయి.



- ప్రపంచంలోనే అత్యంత ఎత్తులో మియావాకి అడవిని 8000 అడుగుల ఎత్తులో పితోర్‌ఘర్‌లో ప్రారంభించారు.
- ఉత్తరాఖండ్‌లోని 416 మదర్సాల్లో సంస్కృతాన్ని తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.
- దేశంలో స్థూల పర్యావరణ ఉత్పత్తి సూచీని ప్రారంభించిన తొలి రాష్ట్రం ఉత్తరాఖండ్.
- దేశంలో తొలి ప్రైవేట్ బయోస్పియర్ రిజర్వ్‌ను ఉత్తరాఖండ్‌లో ఏర్పాటు చేశారు. విజయ్ దశ్మనా, జైధర్ గుప్తా ఏర్పాటు చేసిన ఈ రిజర్వ్ పేరు రాజాజీ రాఘాటి బయోస్పియర్ రిజర్వ్.
- దేశంలో తొలి ఆస్ట్రో టూరిజాన్ని ఉత్తరాఖండ్ పర్యాటక అభివృద్ధి బోర్డ్ అందుబాటులోకి తెచ్చింది.

**అరుణాచల్ ప్రదేశ్**

- దేశంలో అత్యంత ఎత్తులో సొరంగ మార్గంగా సెలా టన్నెల్ నిలిచింది. దీన్ని బార్డర్ రోడ్ ఆర్గనైజేషన్ సంస్థ నిర్మించింది. అలాగే ఇది ప్రపంచంలో అత్యంత ఎత్తులో ఉన్న బై టన్నెల్. ప్రధాని మోదీ దీన్ని మార్చి 9న ప్రారంభించారు.
- దేశంలో తొలి పామాయిల్ ప్రాసెసింగ్ యూనిట్‌ను అరుణాచల్ ప్రదేశ్‌లో ఏర్పాటు చేయనున్నారు.

**అసోం**

- బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు కామిక్ కమాండోస్ అనే కొత్త వ్యవస్థను అసోంలో ప్రారంభించారు.
- ఇస్లాం మత వివాహాలు, విడాకులను తప్పనిసరి నమోదు చేయాలంటూ బిల్లును ఆసోం రాష్ట్రంలో ప్రవేశపెట్టారు.

**మేఘాలయా**

- దేశంలో తొలి గతిశక్తి పరిశోధన కేంద్రాన్ని మేఘాలయాలో ఏర్పాటు చేశారు.

**నాగాలాండ్**

- డిసెంబర్ 1 నుంచి నిర్వహిస్తున్న హార్న్‌బిల్ వేడుకకు భాగస్వామ్య దేశాలుగా జపాన్, వేల్స్ వ్యవహరిస్తున్నాయి.
- డిజాస్టర్ రిస్క్ పారామెట్రిక్ ఇన్సూరెన్స్ సొల్యూషన్‌పై సంతకం చేసిన దేశంలో తొలి రాష్ట్రం నాగాలాండ్. ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్‌తో ఈ ఒప్పందం కుదిరింది. విపరీత వాతావరణ పరిస్థితులు, ప్రధాన మౌలిక వసతుల నష్టం మూలంగా భారీ ఆర్థిక నష్టం జరగకుండా ఉద్దేశించిన ఒప్పందం ఇది.

**పశ్చిమ బెంగాల్**

- ఈడెన్ గార్డెన్స్‌లో ఒక స్టాండ్‌కు ప్రముఖ మహిళా క్రికెటర్ జులన్ గోస్వామి పేరు పెట్టారు.

**ఒడిశా**

- శ్రీఅన్నకు సంబంధించి సింపోజియమ్‌ను నవంబర్ నెలలో భువనేశ్వర్‌లో నిర్వహించారు. వ్యవసాయంలో సుస్థిర విధానాలు పాటించేందుకు ఒడిశా, ఇక్రిశాట్ ఒప్పందం కుదుర్చుకున్నాయి.
- ఈ రాష్ట్రం తొలిసారి చిరుతల గణాంకాలను చేపట్టింది. 696 చిరుతలను రాష్ట్రంలో గుర్తించారు.
- దేశంలో తొలి సిలికాన్ కార్బైడ్ తయారీ కేంద్రాన్ని ఒడిశాలో ఏర్పాటు చేశారు.
- దేశంలో అతిపెద్ద బొగ్గు కొలిమిని కళింగ నగర్‌లో టాటా స్టీల్ ప్రారంభించింది.
- పిడుగు పాటు మృతులు తగ్గేందుకు తాటి చెట్లను పెంచాలని ఒడిశా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ చెట్టు కింద ఉండటం వల్ల పిడుగు పాటు నుంచి రక్షణ ఉంటుంది.
- దేశంలో తొలి ఇండోర్ అథ్లెటిక్స్, ఆక్వాటిక్ స్టేడియాన్ని ఒడిశాలోని భువనేశ్వర్‌లో ప్రారంభించారు.
- ప్రపంచంలోనే తొలిసారి మచ్చల పులుల సఫారీని ఒడిశాలోని సిమ్లిపాల్ టైగర్ రిజర్వ్‌లో ఏర్పాటు చేయనున్నారు.

## ఆంధ్రప్రదేశ్

**ఎన్ఏసీఐఎన్ (నసిన్)**

- దీని పూర్తి రూపం నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్-నార్కోటిక్స్. శ్రీసత్యసాయి జిల్లాలోని పాలసముద్రంలో ఈ కార్యాలయం ఏర్పాటయ్యింది. దీన్ని ప్రధాని మోదీ జనవరి 16న ప్రారంభించారు.



**తమిళనాడు**

- వడగాలులను రాష్ట్రస్థాయి విపత్తుగా గుర్తించిన దేశంలో తొలి రాష్ట్రం తమిళనాడు.
- పాము కాటును నోటిఫైడ్ డిసీజ్‌గా తమిళనాడు ప్రభుత్వం ప్రకటించింది.
- క్యాన్సర్‌తో బాధ పడుతున్న చిన్నారుల కోసం కన్‌శాల అనే పాఠశాలను తమిళనాడులో ఏర్పాటు చేశారు.

**కేరళ**

- శబరిమలలో వాతావరణ సూచనలను అందించే సేవను భారత వాతావరణ శాఖ ప్రారంభించింది.
- ఏఐ రోబోను నోవా పేరుతో కేరళలో ప్రవేశపెట్టారు. విద్యా రంగంలో దీన్ని వినియోగించనున్నారు.
- దేశంలో తొలిసారి నాణేలను అందించే క్యూఆర్ ఆధారిత మెషీన్లను కేరళలోని కోజికోడ్ జిల్లాలో ఫెడరల్ బ్యాంక్ ఏర్పాటు చేసింది.
- దేశంలో తొలి సూపర్ కెపాసిటర్ తయారీ కేంద్రాన్ని కేరళలో ప్రారంభించారు.
- దేశంలో తొలిసారి స్వయం పర్యవేక్షణ గృహ వాయు నాణ్యత పరికరాన్ని తిరువనంతపురం విమానాశ్రయంలో ప్రారంభించారు.
- దేశంలో తొలి మిథనాల్ ఆధారిత గ్యాస్ టర్బైన్‌ను కేరళలోని కాయమ్‌కులమ్‌లో ప్రారంభించారు.
- దేశంలో తొలిసారి పెరియార్ టైగర్ రిజర్వ్‌లో పునరుత్పాదక శక్తి ద్వారా విద్యుత్‌ను సృష్టించి కెమెరాలు, వై-ఫైకి



ఇస్తున్నారు. పవన విద్యుత్‌ను ఇందుకు వినియోగిస్తున్నారు.

- కే వాసుకి అనే అధికారిణి విదేశాంగ వ్యవహారాల కార్యాదర్శిగా కేరళలో నియమించారు. అయితే విదేశాంగ వ్యవహారాలు కేంద్రం పరిధిలోనిది. దీంతో కేంద్రం ఈ నియామకం పట్ల అభ్యంతరం చెప్పింది.
- కృత్రిమ మేధను వినియోగించి మనిషి-జంతు సంఘర్షణను నివారించేందుకు కేరళ సౌకర్యాలను సమకూర్చింది. ఎలే ఫెన్స్ పేరుతో దీన్ని ఆవిష్కరించింది.
- మనిషి జంతు సంఘర్షణను రాష్ట్ర స్థాయి విపత్తుగా ప్రకటించిన తొలి రాష్ట్రం కేరళ.

**కర్ణాటక**

- ముంబయి-అహ్మదాబాద్ కారిడార్‌లో వెళ్లే హైస్పీడ్ రైలు బెంగళూర్‌లో తయారు కానుంది. భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ దీన్ని తయారు చేయనుంది.
- దేశంలో అతిపెద్ద చిరుతల సఫారీని కర్ణాటకలో ప్రారంభించారు. ఇది బన్నెర్‌గట్ట బయోలాజికల్ పార్క్.
- దక్షిణాసియా ఆదివాసి నాలెడ్జ్ సెంటర్‌ను బెంగళూర్‌లో ప్రారంభించారు.

**మహారాష్ట్ర**

- మహారాష్ట్రలోని నైపుణ్య విశ్వవిద్యాలయానికి రతన్ టాటా పేరు పెట్టారు.
- దేశంలో తొలి బయోపాలిమర్ సౌకర్యాన్ని మహారాష్ట్రలోని పుణెలో ఏర్పాటు చేశారు.
- స్వదేశీ ఆవుల పరిరక్షణకు మహారాష్ట్రలో రోజూ రూ.50 మహారాష్ట్ర ఇవ్వనుంది. అలాగే దేశీయ ఆవును ఆ రాష్ట్రంలో రాజ్యమాతగా ప్రకటించింది.
- కార్బన్-డై-ఆక్సైడ్ నుంచి మిథనాల్‌ను తయారు చేసే ప్లాంట్ దేశంలో తొలిసారి పుణెలో ప్రారంభించారు.



- పుణె విమానాశ్రయానికి జగద్గురు సంత్ తుకారాం మహరాజ్ ఎయిర్‌పోర్ట్ అని పేరు పెట్టారు.
- దేశంలో తొలి ఆక్సిజన్ బర్డ్ పార్క్‌ను నాగపూర్‌లో ప్రారంభించారు.
- కార్చిచ్చును గుర్తించేందుకు దేశంలోనే తొలిసారి పెంచ్ టైగర్ రిజర్వ్‌లో అధునాతన కృత్రిమే మేధ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. అలాగే దేశంలో తొలి డార్క్ స్కై పార్క్ కూడా ఇక్కడనే ఏర్పాటు చేశారు.
- దేశంలో తొలి రాజ్యాంగ పార్క్ పుణెలో వచ్చింది.
- దేశంలో తొలి శూన్య కార్బన్ భవన నిర్మాణ కార్యాచరణ ప్రణాళిక నగరంగా నాగపూర్ నిలిచింది.
- జంతువుల కోసం చిన్న ఆస్పత్రిని ముంబయిలో రతన్ టాటా నిర్మించారు.